

# విజయభాను




విశాఖపట్నం, శనివారం 19-08-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 273 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## వరల్డ్ టూరిజంలో ఏపీకి ప్రత్యేక స్థానం రావాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



విజయవాడ, (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం విజయవాడలో పర్యటించారు. గుణదలలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ హోటల్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. హయత్ ప్లేస్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోంశాఖమంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజా, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, హోటల్ హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్ వీరా స్వామి, ఉన్నతాధికారులు, పలువులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ హయత్ ఛైర్మన్ వీరస్వామి, హయత్ ఇంటర్నేషనల్ ఏరియా ప్రెసిడెంట్ శ్రీకాంత్, మేనేజింగ్ డైరెక్టర్ సాయికార్తీక్‌లతో పాటె ఈ ప్రాజెక్టులో మమేకమైన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు సీఎం జగన్ విజయవాడలోనే కాకుండా ఆంధ్రరాష్ట్రమంతా ఇలాంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్, ప్రముఖ హోటల్స్ వచ్చి... ఆంధ్రరాష్ట్రం కూడా గ్లోబల్ ఫ్లాట్‌ఫాంమీద, ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం పొందాలని... మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చాం. మంచి టూరిజం పాలసీని

తరువాయి 2లో..

### చంద్రయాన్-3 మిషన్ కెమెరాకు చిక్కిన

# చంద్రుడి ఉపరితలం




## జాబిల్లి తొలి ఫొటోలు.. షేర్ చేసిన ఇస్రో

బెంగళూరు: జాబిల్లి పై పరిశోధనల కోసం రోదసిలోకి దూసుకెళ్లిన భారత వ్యోమనౌక చంద్రయాన్-3 లక్ష్యం దిశగా విజయవంతంగా పయనిస్తోంది. చంద్రుడి కక్ష్యలో సొంతంగా పరిభ్రమిస్తున్న ల్యాండర్ విక్రమ్ జాబిల్లి ఉపరితలం ఫొటోలను తన కెమెరాలో బంధించింది. ఈ ఫొటోలను ఇస్రో ఎక్స్ (ట్విటర్) వేదికగా షేర్ చేసింది.

చంద్రయాన్-3 వ్యోమనౌకలో ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ గురువారం విడిపోయిన తర్వాత కొద్దిసేపటికే ఈ ఫొటోలను తీసినట్లు ఇస్రో వెల్లడించింది. ఇందులో జాబిల్లి ఉపరితలంపై బిలాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆ బిలాల పేర్లను కూడా ఇస్రో వెల్లడించింది. ఫ్యాబ్రీ, గియార్డనో బ్రునో, హార్కేబి జే తదితర వాటి ఫొటోలను ల్యాండర్ తీసింది. ఇందులో గియార్డనో బ్రునో జాబిల్లిపై ఇటీవలే గుర్తించిన అతిపెద్ద బిలాల్లో ఒకటి. ఇక హార్కేబి జే బిలం వ్యాసం దాదాపు 43 కి.మీలు ఉన్నట్లు తెలుస్తోంది.

చంద్రుడి కక్ష్యలో తిరుగుతున్న ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లికి మరింత చేరువైంది. శుక్రవారం సాయంత్రం చేపట్టిన డీబూస్టింగ్ (వేగాన్ని తగ్గించే) ప్రక్రియ విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వెల్లడించింది. ల్యాండర్ (విక్రమ్), రోవర్ (ప్రజ్ఞాన్)తో కూడిన ల్యాండర్ మాడ్యూల్ ఆరోగ్యంగానే ఉందని తెలిపింది.

తాజా విన్యాసంతో ల్యాండర్ మాడ్యూల్ తన కక్ష్యను 113 km x 157 km తగ్గించుకుంది. రెండో బూస్టింగ్ ప్రక్రియ ఆగస్టు 20న తెల్లవారుజామున 2 గంటలకు చేపట్టనున్నట్లు తెలిపింది. రెండో విన్యాసం తర్వాత ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లి ఉపరితలానికి మరింత చేరువ కానుంది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 23న సాయంత్రం దక్షిణ ధ్రువంపై ల్యాండర్ కాలుమోపనుంది.



## తదుపరి 'హెల్త్ ఎమర్జెన్సీ'ని ఎదుర్కోవడానికి సిద్ధం కావాల్సిందే

దిల్లీ: నిర్దేశిత 2030 లక్ష్యానికి ముందే క్షయ వ్యాధి నిర్మూలన దిశగా భారత్ ముందుకు సాగుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన జీ 20 ఆరోగ్యశాఖ మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా ప్రసంగించారు. ఆరోగ్య రంగంలో సాంకేతికత లభ్యతను అందరికి సులభతరం చేసేలా చొరవ చూపాలని జీ 20 సభ్యదేశాలకు పిలుపునిచ్చారు. ప్రజాప్రయోజన ఆవిష్కరణలకు ముందుకు రావాలని కోరారు. దీంతోపాటు తదుపరి 'హెల్త్ ఎమర్జెన్సీ'ని నివారించేందుకు, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

'ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ స్థాయి చొరవ.. మనందరి ప్రయత్నాలకు ఒక ఉమ్మడి వేదికగా నిలుస్తుంది. డిజిటల్ విధానాలు, ఆవిష్కరణలు ఇందుకు తోడ్పడతాయి. ప్రజాప్రయోజనాల కోసం ఆవిష్కరణలకు ముందుకు రావాలి. ఒకే పనికి వేర్వేరుగా నిధుల వినియోగాన్ని నివారించేందుకు సహకరించాలి' అని ప్రధాని మోదీ కోరారు. సాంకేతికత లభ్యతను సులభతరం చేయడం ద్వారా 'గ్లోబల్ సౌత్' దేశాల్లోని ఆరోగ్య సేవల్లో అంతరాన్ని పూడ్చేందుకు వీలు కలుగుతుందన్నారు. 'నిక్షయ్ మిత్ర' కార్యక్రమం కింద భారత్‌లో దాదాపు 10 లక్షల మంది క్షయ రోగులను పౌరులు దత్తత తీసుకున్నారని.. 2030 ప్రపంచ లక్ష్యానికి చాలా ముందుగానే దేశంలో టీబీ నిర్మూలిస్తామని చెప్పారు.

## కర్ర ఉంటే పులి పారిపోతుందా

### "దేశంలోనే ధనిక సీఎం.. జగన్

### తెదేపా అధినేత చంద్రబాబు



అమలాపురం: వైకాపా మళ్లీ అధికారంలోకి వస్తే గోచీ కూడా మిగలదని తెదేపా అధినేత చంద్రబాబు ప్రజలను హెచ్చరించారు. పేదలను దోచుకునే ముఖ్యమంత్రి జగన్.. అధికారంలోకి రావడం కోసం తల్లి, చెల్లిని కూడా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. 'భవిష్యత్తు గ్యారంటీ' యాత్రలో భాగంగా కోనసీమ జిల్లాలో మూడోరోజు చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా అమలాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైకాపా పాలన తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "దేశంలోనే ధనిక సీఎం.. ఈ సైకో జగన్. ఆయన రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. ఈ క్యాన్సర్ గడ్డను వదిలించుకోవాల్సిన అవసరం అందరిపై ఉంది. ప్రజలు

తరువాయి 2లో..

# విశాఖలో పెద్దఎత్తున భూ దోపిడి

### లాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వుతున్నారు.

### జగన్.. రాజకీయ నాయకుడు కాదు.. వ్యాపారి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ నేరాలకు నిలయంగా మారిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ దుయ్య బట్టారు. చిత్తూరులో ఒకేరోజు చాలా మంది బాలికలు అదృశ్యమయ్యారని ఆరోపించారు. దీనిపై దర్యాప్తు చేయాలని కోరితే.. పోలీసులు ఏమీ జరగనట్లే మాట్లాడుతున్నారన్నారు. విశాఖలో ఈ మేరకు మీడియాతో పవన్ మాట్లాడారు. "పోలీస్ స్టేషన్ వరకు రాకముందే చాలా పిటిషన్లు నా వద్దకు వస్తున్నాయి. పోలీసులను ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకంలో లోపమని చెబుతున్నారు. తాడేపల్లిలోనూ నేరాల తీవ్రత పెరిగింది. పోలీసుల వద్దకు వెళితే ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు" అని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

"రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, మైనింగ్ వ్యాపారం జరుగుతోంది. ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులకు రూ.వేల కోట్లు అక్రమంగా వెళ్తున్నాయి. విశాఖలో పెద్దఎత్తున భూ దోపిడీ జరుగుతోంది. లాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వుతున్నారు. విశాఖలో 271 ఎకరాల్లో తవ్వకాలు జరిపి కడప సిమెంట్ కర్మాగారానికి తరలిస్తున్నారు.

ఖనిజాల తవ్వకా లతో పర్యావరణం తీవ్ర స్థాయిలో విధ్వంసం

తరువాయి 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో.. 18మంది ఎంపీల ఆస్తుల విలువ రూ.9వేల కోట్లు

దిల్లీ: ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సహా రాజ్యసభకు ఎన్నికైన సిట్టింగ్ ఎంపీల్లో 12 శాతం మంది బిలియనీర్లు ఉన్నట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ తెలిపింది. ఏడీఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్ అనే సంస్థతో కలిసి 225 మంది (మొత్తం 233 మంది సభ్యులు) రాజ్యసభ సభ్యులపై ఉన్న నేరాలు, ఆస్తుల వివరాలతో నివేదికను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ఈ జాబితాలో 18 మంది ఎంపీలు ఉండగా.. వీరి మొత్తం ఆస్తుల విలువ రూ.9,419 కోట్లు ఉన్నట్లు పేర్కొంది.

ఈ నివేదిక ప్రకారం.. రాజ్యసభ ఎంపీల్లో ఆంధ్రప్రదేశ్ - 5 ( మొత్తం 11 మంది ఎంపీలు), తెలంగాణ - 3 (మొత్తం ఏడుగురు ఎంపీలు), మహారాష్ట్ర - 3 (19 మందిలో), దిల్లీ - 1 (ముగ్గురు ఎంపీలు), పంజాబ్ - 2 (ఏడుగురు ఎంపీలు), హరియాణా - 1 (ఐదుగురు ఎంపీలు),

తరువాయి 2లో..






### అమెరికా అధ్యక్ష అభ్యర్థి రేసులో

## భారతీయుడు..

### వివేక్ రామస్వామిపై ఎలన్ మస్క్ ప్రశంసలు



న్యూఢిల్లీ: అమెరికా దేశాధ్యక్ష ఎన్నికల్లో భారత్‌కు చెందిన వివేక్ రామస్వామి రిపబ్లికన్ పార్టీ తరపున పోటీపడేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థిత్వం కోసం ఆయన ప్రచారం కూడా మొదలుపెట్టారు. అయితే వివేక్ రామస్వామిపై బిలియనీర్ ఎలన్

తరువాయి 2లో..

## ఎయిర్ పోర్ట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### - జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



తరువాయి 4లో..

# వినతి పత్రాలను తీసుకొని నమోదు చేసే ప్రక్రియ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు వారి వారి సర్వీసులకు సంబంధించిన సమస్యలను తెలుపుకొనేందుకు ప్రతి నెలలో మూడవ శుక్రవారం నాడు వినతి పత్రాలను తీసుకొని నమోదు చేసే ప్రక్రియ జరుపవలసిందిగా ప్రభుత్వంలో గల అన్ని శాఖలకు ఆదేశాలను జారి చేసియున్నారు. ఈ ఆదేశాలను అనుసరిస్తూ, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 123 స్థానిక సంస్థలలో గత 15 నుంచి 20 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ విధానంలో వెయ్యికి పైగా డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ సర్వీసులను, విద్యార్హతలను పరిగణలోనికి తీసుకొని మినిమం టైం స్కేల్ ఇప్పించి శాస్వత ఉద్యోగస్తులుగా గుర్తించవలసినదిగా కోరుతూ, తద్వారా తమ ఉద్యోగాలకు భద్రత చేకూర్చమని ముఖ్యమంత్రి వారిని కోరుతూ తమ విన్నపమును విశాఖపట్నంలో గల రీజనల్ డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమ్ అప్పిలేట్ కమీషనర్, విశాఖపట్నం

జిల్లా జి. నాగరాజు వారికి A. P. Municipal DEOs Association, అమరావతి తరుపున జనరల్ సెక్రటరీ మోహన్ కుమార్ అవుపాటి వినతి పత్రం ద్వారా అందించడం జరిగింది. అనంతరం రీజనల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమీషనర్ వారికి సమర్పించిన వినతి పత్రంలో గల సుదీర్ఘ సమస్యలను త్వరితగతిన ప్రభుత్వానికి నివేదించి పరిష్కార మార్గాన్ని చూపాలని కోరారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సన్నయ్య పాత్రుడు, వాసుదేవరావు, శ్రీను బాబు, ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సహకారంతో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం పంపిణీ



ములగాడ( విజయభాను న్యూస్) : జీవీఎంసీ 58వ వార్డ్ పిలకవానిపాలెం శ్రీ సీతారామాలయం వద్ద వేమన సంక్షేమ సంఘం అధ్యక్షులు చుక్క కనక రెడ్డి,కార్యవర్గం సభ్యులు ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సహకారంతో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చుక్క వరలక్ష్మి, కోరమండల్ యాజమాన్యం, వేమన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు, కుంచుమాంబ మహిళా సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత



గాజువాక( విజయభాను న్యూస్) : మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తెరగాలని 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. ఇంటి పరిసరాలతో పాటు ఆలయాలు,మసీదులు,చర్చిల ప్రాంగణాల్లో విరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వార్డులోని అశోక్ నగర్ రోడ్డు నంబర్-7లో నూకాంబిక అమ్మవారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ నరసింహ పాత్రుడు,అనురాధ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.

పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని అరికట్టగల శక్తి మొక్కలకే ఉందని చెప్పారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బసా వెంకటస్వామి రెడ్డి,ఎంవివిపి ఆచారి,రుక్కల శ్రీనివాస్,రెడ్డిపల్లి ఆనంద్ కుమార్, కృష్ణమూర్తి, నాగరాజు, కామేష్, వీరబాబు,చంటి,ఎస్ శ్రీను,గగనం కాశీ విశ్వేశ్వరరావు,శంకర రెడ్డి,ఆర్మీ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా పనుల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలకు మార్గ నిర్దేశం



సామర్లకోట, : సామర్లకోటలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల సామూహిక గృహప్రవేశాలకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో ఈనెల 21వ తేదీలోగా పనులను పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లలో భాగంగా గురువారం సామర్లకోట మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ జి.వీరేశ్వర ప్రసాద్ తదితరులతో కలిసి సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణం, రహదారులు, విద్యుదీకరణ, స్వాగత ద్వారం తదితరాలపై సమీక్షించారు. లక్ష్యాలకు అనుగుణంగా పనుల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలకు మార్గ నిర్దేశం చేశారు. పూర్తిస్థాయిలో వనరులు అందుబాటులో ఉన్నందున పనులను పూర్తి చేయాలని సూచించారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ప్రతి ఇంటికి మంచినీటి ట్యాప్ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. చిల్డ్రన్ పార్క్, ప్లాంటేషన్ తదితరాలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టరు కృతికా శుక్లా ఆదేశించారు. సమావేశం అనంతరం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబుతో కలిసి లేఔట్ ను సందర్శించారు. పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి. సుధాకర్ పట్నాయక్‌బీ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎన్.వి.వి. సత్యనారాయణ, జె. సీతారామారావు, డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, మెప్మా పీడీ బి. ప్రియంవద, సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, కాకినాడ, పెద్దాపురం డి ఎల్ డి వో లు పి. నారాయణమూర్తి, కె.ప్రసాద్ రాజు తదితరులు హాజరయ్యారు.

# అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ, 6 వార్డు పరిధి కొమ్మది అన్నంరాజునగర్లో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మీ ఆలయంలో శ్రావణ మాస ఉత్సవములు ఆలయ ధర్మకర్తలు ప్రత్యేక పూజలతో వైభవంగా ప్రారంభించారు. శ్రావణ మాసం రెండవరోజు మొదటి శుక్రవారం కావడంతో అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ప్రవచన మండపంపై అమ్మవారిని ఉంచి తామర పుష్పాలతో ప్రత్యేక హోమం నిర్వహించారు, అలాగే సాయంత్రం ఏర్పాటు చేసిన భక్తి సంగీత విభావరి కార్యక్రమం భక్తులను అలరించింది.

## టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన నున్న దొరబాబు



అమలాపురం, ఆగస్టు 18: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో గతంలో కాకినాడ నగర టీడీపీ అధ్యక్షునిగా పనిచేసిన నున్న లక్ష్మణరావు (దొరబాబు) చేరారు. శుక్రవారం ఉదయం కాకినాడలో ఉన్న జిల్లా టీడీపీ కార్యాలయం నుంచి దొరబాబు తన అనుచరులతో కార్లలో అమలాపురం వెళ్లారు. అక్కడ చంద్రబాబు నిర్వహిస్తున్న సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపైన ఉన్న చంద్రబాబుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం దొరబాబును టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొరబాబుతో చంద్రబాబు మాట్లాడారు. తిరిగి పార్టీలో చేరడం ఆనందంగా ఉందని తనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని చెప్పినట్లు దొరబాబు చెప్పారు. తిరిగి తన సొంత గూటికి టీడీపీలోకి రావడం ఆనందంగా ఉందని దొరబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) నాయకులు బోళ్ళ కృష్ణమోహన్, పెద్దిరెడ్ల సతీష్, మాగాపు గాంధీ రాజు, మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, పిల్లి కోదండం, కేశవరపు ప్రసాద్, మమత శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.

## చీమలమందు తాగి వ్యక్తి మృతి

భీమునిపట్నం: విజయభాను న్యూస్ తాగిన మైకంలో చీమలమందు వ్యక్తి తాగి మృతి చెందినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి మండలం చిప్పాడ గ్రామానికి చెందిన దల్లి అప్పన్న( 64) ఈనెల 13 తేదీనుంచి ఆల్కహాల్ తాగుతూ ఉండేవారనీ అయితే ఈనెల 15 న సాయంత్రం మత్తులో చీమలమందు కలిపి తాగి వాంతులు చేసుకోవడం తో కుటుంబసభ్యులు అప్పన్న ను స్థానిక ఆర్ఎంపి వైద్యుని దగ్గరకు తీసుకొని వెళ్లి చికిత్స చేయించారు. కాగా మరుసటిరోజు మధ్యాహ్నం అప్పన్న మరల వాంతులు చేసుకుని అపస్మారక స్థితిలోకి వె ళ్లిపోవడం తో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి,మరల సంగివలస ఎఎన్ హెచ్ కు తరలించారు. అయితే ఎఎన్ హెచ్ లో వైద్యులు అప్పన్న ను పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించినట్లు చెప్పారు. కాగా గతంలో కూడా నాన్న ఫినాయిల్ తాగుతాననీ బెదిరించేవారనీ ఎవరి మీద అనుమానం లేదని పోలీసులుకు అప్పన్న కుమారుడు చిట్టిబాబు పోలీసులు కు చెప్పారు. ఆయన ఫిర్యాదు మేరకు భీమిలి ఎస్.ఐ హరీష్ దర్యాప్తుచేస్తున్నారు.

# వరల్డ్ టూరిజంలో ఏపీకి ప్రత్యేక స్థానం రావాలి

తీసుకునిరావడమే కాకుండా.. మంచి చైన్ హెూటల్స్‌ను కూడా ప్రోత్సహిస్తూ వచ్చాం. ఒబెరాయ్‌తో మొదలుకుని ఇవాళ ప్రారంభం చేసుకుంటున్న హయత్ వరకు దాదాపు 11 పెద్ద బ్రాండ్లకు సంబంధించిన సంస్థలన్నింటినీ ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో పెట్టేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం.

ఈ కార్యక్రమం ఇంకా మరో నలుగురికి స్ఫూర్తినివ్వాలని, మరో నలుగురు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరుకుంటున్నాను. వారందరికీ ఇలాంటి ప్రోత్సహకాలిచ్చి ఏపీని వరల్డ్ టూరిజం మ్యాప్‌లో పెట్టేందుకు అవసరమైన సహాయసహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విజయవాడ నగరంలో మంచి ఇంటర్నేషనల్ బ్రాండ్ హెూటల్స్ ఇంకా రావాలని, ఇవి రాష్ట్ర మంతటా విస్తరించాలని మనసారా కోరుకుంటున్నాను.

# విశాఖలో పెద్దఎత్తున భూ దోపిడి

అవుతోంది. ఉత్తరాంధ్రను దోచేందుకే విశాఖ రాజధాని అంటూ ముఖ్యమంత్రి హడావుడి చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో 30 వేల ఎకరాలకుపైగా భూములు జగన్ అండ్ కో గుప్పిట్లో ఉన్నాయి. దోచేసిన భూముల విలువ పెంచేందుకే రాజధాని జపం చేస్తున్నారు. వైఎస్ హయాంలో తెలంగాణలోనూ విచ్చలవిడి దోపిడీ చేశారు. దోపిడీకి వ్యతిరేకంగానే మానుకోటలో జగన్‌పై రాళ్లదాడి చేశారు.

సీఎం జగన్ అడ్డగోలుగా ప్రభుత్వ ఆస్తులను దోచుకుంటున్నారు. జగన్.. రాజకీయ నాయకుడు కాదు.. వ్యాపారి. బ్రిటీష్ హయాంలో కంటే తీవ్రంగా విభజించి పాలిస్తున్నారు. యువతులు అదృశ్యమైతే సీఎం స్పందించలేదు. అన్నీ బేరీజు వేసి చూస్తే తెదేపా పాలనే మంచిదనిపించింది. వైకాపా ప్రభుత్వాన్ని దించి తీరుతాం. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కొత్త ప్రభుత్వం వస్తుంది. నేను పదేళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నా. సీఎంగా చేయడానికి సంసిద్ధంగా ఉన్నా" అని పవన్ వెల్లడించారు.

# కర్ర ఉంటే పులి పారిపోతుందా

ఏమారితే రాష్ట్రమే నాశనమైపోతుంది. వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఇసుకాసురులు ఎక్కువయ్యారు. రుషికొండకూ గుండు కొట్టారు. తిరుమలలో పులులుంటే భక్తులకు కర్రలు ఇస్తామంటున్నారు. భక్తులు శ్రీవారిని చూడడానికి కాదు.. పులులను చంపడానికి వెళ్తున్నట్లుంది. కర్ర ఉంటే పులి పారిపోతుందా? ఇంటికో కర్ర పెట్టుకుని ముందుగా ఈ వైకాపా దొంగలను తరిమికొట్టాలి.

కేసులు మాఫీ చేసే వారి కోసం ఎంపీ సీటును సీఎం జగన్ అమ్ముకున్నారు. కేంద్రం మెడలు వంచుతామని చెప్పి మెడలు దించారు. పోలవరం నిధుల కోసం ఎప్పుడైనా మాట్లాడారా? కడప స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వచ్చిందా? పార్లమెంటులో ఒక్కసారైనా వైకాపా ఎంపీలు ప్రజా సమస్యలపై మాట్లాడారా? బాబాయ్ హత్య కేసులో తమ్ముడిని కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. హత్యా రాజకీయాలు నాకు చేతకాదు.. అవి నా వారసత్వం కాదు. పవన్ నిజాలు మాట్లాడితే ఆయనపైనా విరుచుకుపడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రాస్తే మీడియాపై దాడులు చేస్తున్నారు. ఎవరూ వాస్తవాలు మాట్లాడకూడదని జగన్ భావిస్తున్నారు. వైకాపాకు ఎక్స్‌పైరీ డేట్ వచ్చింది. జగన్ మాదిరిగా మోసం చేయను.. చెప్పిన పని చేస్తా" అని చంద్రబాబు తెలిపారు.

## అమెరికా అధ్యక్ష అభ్యర్థి రేసులో భారతీయుడు..

మస్క్ ప్రశంసలు కురిపించారు. ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో వివేక్‌కు చెందిన ఓ వీడియోను ఆయన పోస్టు చేశారు. ఫాక్స్ న్యూస్ యాంకర్ టక్కర్ కార్ల్‌సన్‌తో జరిగిన సంభాషణను ఆ వీడియోలో అప్‌లోడ్ చేశారు. వివేక్ రామస్వామి చాలా ప్రామిసింగ్ ఉన్నట్లు మస్క్ తెలిపారు. 37 ఏళ్ల రామస్వామి.. రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా పోటీపడేందుకు ఆసక్తిగా ఉన్నారని, ఈ అభ్యర్థి విశ్వసనీయంగా కనిపిస్తున్నట్లు మస్క్ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. వివేక్ రామస్వామి.. హార్వర్డ్, యేల్ యూనివర్సిటీల్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. కేరళకు చెందిన భారతీయ జంటకు ఆయన జన్మించారు. చైనా తమ ఎజెండాను ముందుకు తీసుకువెళ్లేందుకు అమెరికా వ్యాపారవేత్తలను వాడుకుంటున్నట్లు రామస్వామి ఆరోపించారు.

గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రత్యర్థిగా పోటీ చేసిన రాన్ డీసాంటిస్‌కు ఎలన్ మస్క్ మద్దతు ఇచ్చారు. వివేక్ రామస్వామితో పాటు భారత మూలాలు ఉన్న నిక్కీ హేలీ, హర్ష వర్దన్ సింగ్.. రిపబ్లికన్ పార్టీ తరపున డోనాల్డ్ ట్రంప్‌కు పోటీగా అధ్యక్ష ఎన్నికల కోసం ప్రిపేరవుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో.. 18మంది ఎంపీల ఆస్తుల విలువ రూ.9వేల కోట్లు

మధ్యప్రదేశ్ - 2 (మొత్తం 11 మంది) ఎంపీలు తమ ఆస్తుల విలువ రూ.100 కోట్లుగా ప్రకటించినట్లు తెలిపింది. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడుగురు ఎంపీల మొత్తం ఆస్తుల విలువ రూ.5,596 కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న 11 మంది ఎంపీల ఆస్తుల విలువ రూ.3,823 కోట్లుగా ఉంది. ఇక ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 30 మంది రాజ్యసభ సభ్యుల ఆస్తులు విలువ రూ. 1,941 కోట్లుగా ఉన్నట్లు నివేదికలో పేర్కొంది. మొత్తం 225 మంది సభ్యుల్లో 75 మంది తమపై క్రిమనల్ కేసులు ఉన్నట్లు వెల్లడించారని తెలిపింది. అలాగే, 41 మంది సిట్టింగ్ రాజ్యసభ సభ్యులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉండగా, మరో ఇద్దరు ఎంపీలపై హత్య కేసులు నమోదైనట్లు వెల్లడించింది. నలుగురు ఎంపీలపై మహిళా వేధింపులకు సంబంధించిన కేసులు ఉన్నట్లు తెలిపింది. వీరిలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌పై ఆత్యాచార కేసు నమోదైనట్లు నివేదికలో పేర్కొంది. భాజపాకు చెందిన 85 మంది సభ్యుల్లో 23 మందిపై, కాంగ్రెస్‌కు చెందిన 30 సభ్యుల్లో 12 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తమ అఫిడవిట్‌లో పేర్కొనట్లు తెలిపింది. ఇక, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 13 మంది, ఆర్జేడీ నుంచి నామినేట్ అయిన ఐదుగురిపై, సీపీఐ పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురిపై, ఆప్‌నకు చెందిన ముగ్గురు, వైఎస్సార్‌సీపీకి చెందిన ముగ్గురు, ఎన్సీపీకి చెందిన ఇద్దరు ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ నివేదికలో పేర్కొంది.



అశోక్ లేయలాండ్ 75 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా లక్ష్మీ మోటార్స్ నందు జరిగిన ఈవెంట్ కోసం 300 కస్టమర్స్ హాజరు అయ్యారు. వారందరికీ అశోక్లేలాండ్ లక్ష్మీ మోటార్స్ వారు తగిన రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో అశోక్లేలాండ్ కంపెనీ నుంచి ఆర్ యం కిరణ్, ఏ ఎస్ యం నశీర్, మరియు ఏ సి ఎస్ యం ప్రవీణ్ పాలుగున్నరు. కార్యక్రమం నందు లక్కీ డ్రా మరియు కూచిపూడి నృత్యం మొదలగు వినోద భరిత కార్యక్రమములు నిర్వహించారు. 15 అతి ముఖ్యమైన ఖాతా దారులకు శాలువా మరియు ప్రత్యేక బహుమతులు అందజేశారు. సంస్థ సీఈఓ శ్రీనివాస్ రావు మరియు జిఎం కృష్ణ మాట్లాడుతూ అశోక్ లేయలాండ్ వాహన విశిష్టతలు తెలియజేసారు. జి ఎం కృష్ణ మాట్లాడుతూ కార్యక్రమం లో విజయవంతంగా కస్టమర్స్ నుండి స్పాట్ 15 బుకింగ్స్ అందుకున్నామని మరియు వారందరికీ 50గ్రా వెండి బహుమతిగా అందజేశామని తెలిపారు. కార్యక్రమం లో సేల్స్ డి ఎస్ ఎం మరియు ఇతర స్టాఫ్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా పీలా పుట్టినరోజు వేడుకలు

## వేలాదిగా తరలివచ్చిన అభిమానులు



అనకాపల్లి విజయ భాను న్యూస్ : మాజీ శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గోవింద సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అభిమానుల కార్యకర్తల సందోహాల మధ్య వేడుకలు నిర్వహించారు నూకాంబిక అమ్మవారిని ముందుగా గోవింద సత్యనారాయణ దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆశీర్వదించారు. ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు .అలాగే పార్టీ కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. వారిని గోవింద అభినందించారు అనకాపల్లి పెంటకోట కన్వర్షన్ హాల్లో జరిగిన అభినందన వేడుకలకు వెళ్ళేందుకు వస్తున్న ఆయనకు కార్యకర్తలుం బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం పలికారు . పెంటకోట కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు.

మిఠాయిలు పంపిణీ చేశారు. కొంతమంది అభిమానులు ఆయనకు గజమాలను సమర్పించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెంటకోట కళ్యాణ మండపం అభిమానులతో కిక్కిరిసిపోయింది. నియోజకవర్గం నలుమూలల నుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు అందరిని మెప్పించింది .ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు టిడిపి నాయకులు పాల్గొని గోవిందకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఓటర్ సర్వే కోసం పార్టీ నాయకులు తో సమావేశం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన ఓటర్ సర్వే గురించి భీమిలి ఆర్డిఓ కార్యాలయంలో శుక్రవారం అన్ని పార్టీల నాయకులతో ఆర్డీవో భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంత ఓటర్లు ఎంత మంది నమోదు చేసుకున్నారో , ఎంత మంది నమోదు చేసుకోలేదో అదేవిధంగా బి.ఎల్.ఒ లు, బి.ఎల్.ఎ ల తో ఇంకా మిగిలిపోయిన ఓటర్ లను ఎంక్వయిరీ చేసి నూటికి నూరు శాతం ఓటర్లు నమోదు అయ్యేవిధంగా అన్ని పార్టీ నాయకులు వారికి సహకారం అందించాలని ఆర్డీవో భాస్కర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో వైకాపా పార్టీ నాయకులు అల్లిపిల్లి నర్సింగరావు , టీడీపీ నుంచి గంటా నూకరాజు ,బిజెపి నుంచి కంటుభుక్త రామానాయుడు, కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల స్పందనకు 26 అర్జీలు

### పూర్తి స్థాయిలో సమస్య పై అవగాహన కలిగి ఉండాలి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం : ఉద్యోగులు స్పందనకు వచ్చే ముందు సమస్యలు పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి స్పందనకు రావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చెప్పారు. ప్రతీ నెల ఉద్యోగుల సమస్యలు పై శుక్రవారం కలెక్టరేట్ లో స్పందన నిర్వహించారు. ఉద్యోగులు వివిధ సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. జీత, భత్యాలు అందలేదని, సీనియారిటీ, పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, తదితరమైన సమస్యలుపై అర్జీలు స్వీకరించారు. ఉద్యోగుల స్పందనలో 26 అర్జీలు స్వీకరించారు. ప్రతీ నెల నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల స్పందన కార్యక్రమానికి వచ్చే సమస్యలను జిల్లా స్థాయిలో అర్జీలు వస్తే సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపుతామని, రాష్ట్ర స్థాయిలో వచ్చిన అర్జీల సమస్యలను ప్రభుత్వానికి పంపుతామన్నారు. అర్జీలు స్వీకరణలో ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ రాజేశ్వరరావు, సెక్షన్ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా “గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్”ప్రారంభం



గాజువాక( విజయభాను న్యూస్) : గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్( 24 క్రాఫ్ట్స్ జి ' మా) కార్యాలయం ప్రారంభోత్సవం గాజువాక లో శుక్రవారం ఘనంగా జరిగింది. ' గాజువాక కుర్రాడు'

హీరోయిన్ మౌర్య కర్ణిక, వారి కుటుంబం, అతి త్వరలో ఓ టి టి లో రిలీజ్ కు సిద్ధమవుతున్న 32 మంది జి మా ఆర్టిస్ట్ లు నటించిన 'లూడో స్టోరీస్' అనే వెబ్ సిరీస్ డైరెక్టర్ కొర్రపాటి నవీన్, దర్శకులు ఎన్ అప్పారావు, కాస్టింగ్ డైరెక్టర్ రాజు, చంద్రుడిలో ఉండే కుందేలు మూవీ ప్రొడ్యూసర్ యు . మీరా, అతి త్వరలో కొత్త సినిమా నిర్మాణం ప్రారంభించబోతున్న ప్రొడ్యూసర్ బసా ఈశ్వర్ రెడ్డి, గౌరవ సభ్యులందరూ విచ్చేసి ఈ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలందరూ గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ గాజువాకలో ఉన్న నటీనటులు అందరికీ సాంకేతిక నిపుణులకు సత్వర అవకాశాలను కలిగేలా ప్రణాళిక రూపొందించి , ఆర్థికంగా, సామాజికంగా విలువ పెరిగేలా, ఉన్నత స్థాయికి సంస్థ వెలగాలని అభిలాషించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గుడివాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ వంద రోజులలో గాజువాక లో ఉన్న ప్రతి సినిమాకు సంబంధించిన అన్ని క్రాఫ్ట వారందరినీ ఈ వేదికపై తీసుకువచ్చేందుకు సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా జీ మా పేరుతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభించడానికి తగిన ప్రోగ్రామ్స్ ని రూపొందించి దసరా నుండి యూట్యూబ్ ఛానల్ ప్రారంభించాలని తద్వారా వచ్చే రెవిన్యూ తో జి మా ఆర్థికంగా బలపడేలా కృషి చేయాలని అతి త్వరలో ఇద్దరు గాజువాక దర్శకులు చేసే రెండు సినిమాలలో 90 శాతం మంది గాజువాక నటీనటులే ఉంటారని, ఉండాలని ఆకాంక్షించారు.


ఈ రోజు నుండి గ్రూప్ సభ్యులు తమ తమ ఖాళీ సమయములలో కార్యాలయమునకు వచ్చి కూర్చుని ఖర్చు లేని/అతి తక్కువ ఖర్చుతో (నామినెల్ ) షూట్ చేయగలిగే కంటెంట్ ను సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి అప్పారావు,ఎన్ పైడ్రాజు ,ఊ కోటి వెంకటేశ్వరరావు, నాని ,దుబాయ్ రాజు,సిరసపల్లి నూకరాజు, పూజారి అప్పలనాయుడు ,మేకప్ ఉమెన్ హిమబిందు,మూవీ ఆర్టిస్ట్ రామన్ రెడ్డి,శిరసపల్లి వెంకట రమణ, కొత్తవలస అప్పారావు, పి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాలమ్మ కు ఘనంగా శ్రావణ మాస పూజలు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ వార్డు పరిధి మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టుపై వెలిసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో నిజ శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు అప్పలనాయుడు దంపతులు, మెకానిక్ ఆనంద్ దంపతులు సహాయంతో ఆలయంలో పులిహోర ప్రసాదం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, పట్నాల మూర్తి శర్మ, హరి చరణ్ శర్మ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్లా శ్రీనివాసరావు, పోతిన పైడిరాజు, పిళ్లా రమణ, పిళ్లా సన్యాసిరావు, కేశనకుర్తి అప్పారావు, మరుపిల్లి ఆనంద్, పి.వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పొట్నూరి వాసు, యస్.రమేష్, శ్రీను, పిళ్లా రాజు , అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి ఈశ్వరరావు సేవలకు తగిన సత్కారం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు చేసిన సేవలకు తగిన సత్కారం లభించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన ఉప ముఖ్యమంత్రి , కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు . ఈశ్వరరావు మడుతూరు , నునపర్తి పంచాయతీల కార్యదర్శిగా సేవలందిస్తున్నారు . ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తొందరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుంటారని ప్రజలు చెబుతున్నారు . కార్యదర్శి ఈశ్వరరావు అందుకున్న ప్రశంస పత్రం విలువైన సత్కారంగా సర్పంచ్ మోటూరు సంజీవి , ఎంపీటీసీ శనివాడ జువ్వాలనాయుడు , సచివాలయ కన్వీనర్ తోట వెంకటేష్ అభినందిస్తున్నారు .

## మహిళా సాధికారత సీఎం జగన్ తోనే సాధ్యం

### మీడియా సమావేశంలో జమ్మలమడక వెల్లడి



కాకినాడ రూరల్, ఆగస్టు 18: రాష్ట్రంలో మహిళా సాధికారత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి స్పష్టం చేశారు. మండలంలోని రాంనగర్ శుక్రవారం సాయంత్రం ఆమె నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడక నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక మహిళల రక్షణ కోసం దిశావంటే చట్టాలను తీసుకొచ్చారని కొనియాడారు. అలాగే స్త్రీ యొక్క ఆర్థిక స్వలంబన కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈనాడు బీద , బడుగు, బలహీన వర్గాల మహిళల ఆర్థిక అభివృద్ధికి ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆర్థికంగా నిలదుక్కుకునేందుకు ఉపయోగ పడుతున్నాయని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వాలంటరీ వ్యవస్థలో 53 శాతం మహిళలకే అవకాశాలు కల్పించారని నాగమణి తెలిపారు. చంద్రబాబు నాయుడు ఈనాడు మొసలి కన్నీరు కారుస్తూ స్త్రీలకు ఏదో అన్యాయం జరిగిపోతుందని బాధపడి పోతున్నారని ఎద్దేవా చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో పనిచేసిన అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని నడిరోడ్డుపై కిరాతకంగా అవమానపరిచిన ఘనత తెలుగుదేశం పార్టీలోనే జరిగిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమ్మఒడి, విద్యాదీవెన, సున్న వడ్డీ, కాపు నేస్తం, ఆసరా, వసతి దీవెన వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు రాబోయే 2024 ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారం తీసుకుని వచ్చి, మళ్ళీసీఎం గా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని నాగమణి పిలుపునిచ్చారు.

## ఉద్యోగుల గ్రీవెన్స్ డే కు 28 వినతులు

### -జాయింట్ కలెక్టర్ కే.ఎస్ విశ్వనాథన్



విశాఖపట్నం : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించి వారి నుంచి జాయింట్ కలెక్టర్ అర్జీలు స్వీకరిం చారు. ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఉద్యోగుల గ్రీవెన్స్ డే కు 28 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పీవీటీజీ లకు అన్నింట్లో అన్యాయం

### హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు

అనంతగిరి విజయభాను న్యూస్ : పీవీటీజీ లకు కేంద్రం లోని,మోడీ బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ని వైసీపీ ప్రభుత్వం పీవీటీజీ లకు కేటాయించే నిధులు విధుల చేయకుండా అన్నింటిలో అన్యాయం చేస్తున్నార నిదుయ్య బట్టారు. వారికి 90 శాతం సబ్సిడీపై దుక్కిఎద్దు,కార్లు,వ్యాన్ లు,వాహనాలు,ట్రై కార్ రుణాలు కోత విధించి ఇవ్వటం లేదన్నారు.ఇకనైనా ఉట్టి మాటలు కట్టి పెట్టి అభివృద్ధి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్,అధ్యక్షుడు పాలికి లక్కు,జీకే వీధి ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు,లక్ష్మీ పురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, అల్లూరి జిల్లా జేసీ శివ శ్రీనివాస్, డీడీ కొండలరావు, ఆదివాసీ గిరిజన ఎల్ సుందర్ రావు,కిల్లో సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో 12 మండలాలు నుండి ఆదిమ పీవీటీజీ గిరిజనులు పాల్గొన్నారు.

## వైకాపా యువజన విభాగం నాయకులు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 78వ వర్ధంతి కార్యక్రమం భీమిలి వై యస్ ఆర్ సి పి యువజన విభాగం నాయకులు బింగి.హరికిరణ్ రెడ్డి, రాం భుక్త.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుభాస్ చంద్రబోస్ అసాధారణ నాయకత్వం నైపుణ్యాలు ఆకర్షణీయమైన వక్తతో అత్యంత ప్రభావంతమైన స్వాతంత్ర్య సమరయోధుడిగా పరిగణించబడ్డారనీ అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి అనేక రచనలు చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం పొందటానికి, సోషలిస్ట్ విధానాలకు తన మిలిటెంట్ విధానానికి ప్రసిద్ధి చెందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండసు మధు నాయుడు , కొయ్య రామక్రిష్ణ ,, ఎన్. సాగర్,కె. లోకేష్, సి.హెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం


## జ్ఞానానికి గేట్‌వే

సమాచార సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైనది. విద్య, పరిశోధన, సంస్కృతి, సమాచార వ్యాప్తికి తోడ్పాటునివ్వడంలో గ్రంథాలయాల పాత్ర అనిర్వచనీయం. ఈ డిజిటల్ యుగంలో లైబ్రరీలు ఈ-బుక్స్, అకడమిక్ జర్నల్స్, రీసెర్చ్ పేపర్లు, మల్టీమీడియా కంటెంట్ సహా తక్షణం అందుబాటులో వుండే సమాచార భాండాగారాలు. ఇంటర్నెట్ అనుసంధానంతో భౌగోళిక సరిహద్దులను దాటి...సమాచారం పొందటానికి అవకాశం ఏర్పడింది. విద్యార్థుల నుంచి పరిశోధకుల వరకు అనంతమైన సమాచారాన్ని ఈ లైబ్రరీలు అందిస్తాయి. చదువుల నైపుణ్యాలను మెరుగుపర్చడానికి, వివిధ విషయాలపై అవగాహన పెంచడానికి...జీవితకాలం తోడుండే నేస్తం లైబ్రరీ. ప్రపంచస్థాయి నుంచి మండల స్థాయి, కళాశాల, పాఠశాల స్థాయి వరకు గ్రంథాలయాలు వున్నాయి. గ్రంథాలయాలంటే కేవలం పుస్తకాల వరుసలు కాదు, వివిధ పత్రికల సమాహారం అంతకన్నా కాదు. గ్రంథాలయం..ఆలోచనా ప్రవంతి...నిశ్శబ్ద చైతన్య దీపిక. మంచి పుస్తకం కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది. మంచి పుస్తకమిచ్చే మనశ్శాంతి అనుభవించేవారికే తెలుస్తుందంటారు. ప్రతి ఇంట్లో వంటగది వున్నట్లే పుస్తకాల గది కూడా వుండాలి. 'పుస్తకాలులేని ఇల్లు ఆత్మలేని శరీరం వంటిది' అంటారు. మహాకవి కాళిదాసు జ్ఞానాన్ని సుగంధంతో పోల్చారు. పువ్వు వలే పుస్తకం కూడా ఎలాంటి లాభాపేక్ష లేకుండా నలుదిక్కులా పరిమళాన్ని వెదజల్లుతుందని అంటారాయన. 'నేను నా లైబ్రరీలోకి వెళ్లానంటే... ప్రపంచ చరిత్ర అంతా నా కళ్ల ముందు కనిపిస్తుంది అంటారు అలెగ్జాండర్ స్మిత్.

దేశ చరిత్ర, కళలు, సంస్కృతులు-పుస్తకాలు లేకుండా వర్థిల్లవు. అధ్యయనం లేకుండా ఏ రంగంలోనూ ఎవరూ రాణించలేరు. గొప్ప సంస్కృతులు గొప్ప చరిత్రగా మనగలగడానికి పుస్తకాలు, గ్రంథాలయాలు వారధులు. 'పుస్తకాలు నా మనస్సుకు, హృదయానికీ రెక్కలనిచ్చాయి/ నేను బురద నుంచి బయటపడటానికి యెంతో తోడ్పడ్డాయి/ పుస్తకాలు చదవకపోతే నా చుట్టూ వున్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి వుండేవాడ్ని!/ విశాలమైన ప్రపంచ దృశ్యాలను పుస్తకాలు నా ముందు పరిచాయి' అంటాడు మక్సీం గోర్కీ. దేశ ప్రజలను అలాంటి మౌఢ్యంలోకి, నీచంలోకి నడిపించడానికి, సమాజ వికాసానికి వారధిగా వున్న లైబ్రరీలకు గండి కొట్టడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పావులు కదుపుతోంది. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, ఆ స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని ఆర్‌ఎస్‌ఎస్ ఒక పథకం ప్రకారం యత్నిస్తోంది. ఇప్పటికే విశ్వవిద్యాలయాలు, కేంద్ర సంస్థలు, శాస్త్ర, పరిశోధనా సంస్థలన్నిటినీ సంఘ్ పరివారంతో నింపేశారు. శాస్త్ర పరిశోధనలకు అందజేసే అవార్డులను నిలిపేశారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశం నుంచి తొలగించారు. పాఠ్యాంశంగా వున్న గాంధీ జీవిత చరిత్రను తొలగించి, సావర్కర్ చరిత్రను జోడించారు. సంఘ్ పరివారాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తూ దళిత, ఆదివాసీ యువతపై కేంద్రీకరించి వారిలో బూజుపట్టిన మనువాద భావాలను నింపుతున్నారు. ఇవన్నీ ఒకెత్తు అయితే...తాజాగా దేశంలోని గ్రంథాలయాలను తన గుప్పిట్లోకి తెచ్చుకొనేందుకు పథకాలు రచిస్తోంది. గ్రంథాలయాల పనితీరులో జోక్యం చేసుకొని, సంఘ్‌పరివార్ భావజాలాన్ని వ్యాప్తి చేయడమే పనిగా పెట్టుకుంది. ఇదే జరిగితే... ఇప్పటివరకూ విజ్ఞానాలయాలుగా వున్న గ్రంథాలయాలు...అజ్ఞాన సమాచారంతో నిండిపోతాయి.

గ్రంథాలయాలు కేవలం పుస్తక నిక్షేపాలు కాదు... అవి సమాచార వనరులు. జ్ఞాన సముపార్జన కేంద్రాలు. నూతన భావాల ఉత్పాదనకు, నూతన విజ్ఞాన సృష్టికి నిలయాలు. 'ప్రజల చైతన్యంలో మనం నాటిన విత్తనాలు మొలకెత్తకుండా ఎల్లకాలం వుండబోవు. సామాజిక క్రమాన్ని శత్రువులు నేరాలతోను, బల ప్రయోగంతోను అణచివేయలేరు. చరిత్ర మనది. ప్రజలే చరిత్ర నిర్మాతలు' అంటాడు సాల్వెడర్ అలెండీ. ఈ విజ్ఞాన దివిటీలు ఆరిపోకుండా భవిష్యత్తరాలకు వెలుగులు ఇవ్వాలంటే... గ్రంథాలయాలను మనువాదుల బారి నుంచి రక్షించుకోవాలి. అలాగే, వసతులు కొరవడి... దీనావస్థలో కునారిల్లుతున్న గ్రంథాలయాలను పునరుజ్జీవింప జేయడానికి మరో గ్రంథాలయోద్యమం రావాలి.

## ఎలుకల్లో మెదడు వయసు తగ్గించే ప్రక్రియ సక్సెస్.. త్వరలోనే మనుషులకు కూడా!



న్యూయార్క్: మెదడు వయసును తగ్గించే దిశగా అమెరికా, ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు పురోగతి సాధించారు. మెదడు వయసును దశాబ్దాల వరకు తగ్గించే ప్రక్రియలో విజయవంతమయ్యారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ ఫ్రాన్సిస్కో (యూసీఎస్ఎఫ్), యూనివర్సిటీ ఆఫ్ క్వీన్‌ల్యాండ్స్ శాస్త్రవేత్తలు ఎలుకలపై పరిశోధనలు చేశారు. ఇందుకు గానూ 2 ఏండ్ల ఎలుకలను ఎంచుకున్నారు. ఈ వయసు ఎలుకలు మానవుల 70 ఏండ్లకు సమానం. ఎలుకలు వృద్ధాప్యానికి వాటి రక్తంలో ఓ జన్యువు కారణమని పరిశోధకులు గుర్తించారు.

ప్లేట్‌లెట్ ఫ్యాక్టర్ (పీఎఫ్)-4 అనే ప్రొటీన్‌తో మెదడు వయసును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. ఎలుకలకు ఈ ప్రొటీన్‌ను అందించారు. దీని ప్రభావంతో వృద్ధాప్యంలో ఉన్న ఎలుకలు మధ్య వయసుకు చేరుకున్నాయి. అదే సమయంలో యువ ఎలుకల మెదడు పనితీరు స్మార్ట్‌గా మారినట్టు పరిశోధకులు గుర్తించారు. ఈ పరిశోధన ఫలితాలు మానవులపై కూడా పని చేస్తాయని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

# ఎయిర్ పోర్ట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాఖపట్నం : ఎయిర్ పోర్ట్ పరిసరాలు, పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విశాఖపట్నం ఎయిర్‌ఫీల్డ్ నుండి వైమానిక కార్యకలాపాలలో ఎదురవుతున్న సవాళ్లను తెలుసుకోవడానికి సివిల్ అడ్మినిస్ట్రేషన్, ఇండియన్ నేవీ, పోర్ట్ ట్రస్ట్ , జివిఎంసి , ఎయిర్ పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జివిఎంసి కమీషనర్ సిఎం సాయి కాంత్ వర్మ తో కలిసి నిర్వహించారు. రన్ వె లో నీటి నిల్వ, మరియు పరిసరాలలో చెత్త డంపింగ్ , పక్షుల కార్యకలాపాలు పెరగడానికి కారణం తదితర అంశాలపై చర్చించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పక్షుల వలన విమానాలకు ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 1430 కాగా ఇప్పుడు ఆ సంఖ్య 2174 కు పెరిగి ఆందోళన స్థాయికి చేరిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదాలు విమానంలో నష్టాన్ని, ప్రయాణీకులు మరియు సిబ్బందికి ప్రమాదం, మరియు పక్షుల జనాభాకు హాని కలిగిస్తాయని అన్నారు. విశాఖ విమానాశ్రయ ప్రాంతం పూర్తిగా జనసాంద్రత కలిగిన ప్రాంతాలతో చుట్టుముట్టబడి ఉన్నందున అధిక వ్యర్థాలు చేరుతున్నాయని అన్నారు. జాతీయ రహదారి ప్రాంతంలో కోళ్ళు,మేకలు మాంసపు వ్యర్థాలు మేఘాద్రీ గెడ్డ కాలువలో అక్రమంగా వేస్తున్నారని, ఇవి పక్షులు, కుక్కలు, పందులకు ఆవాసాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. దీనివలన వాటి సంతతి పెరిగి విమాన రాక, పోకలకు తరచుగా ఆటంకం కలిగిస్తున్నాయని అన్నారు. విమానాశ్రయం చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని, మాంస దుకాణాలు తొలగించాలని, పారిశుధ్యపనులు చేపట్టాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్లాప్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తరలించాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు మేఘాద్రిగెడ్డ, కొండగెడ్డల నీరు విమానాశ్రయంలోనికి రాకుండా తగిన నిర్మాణాలు, పూడిక తీత పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్ట్ ప్రాంగణంలో నీటి నిల్వకు గల కారణాలను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతర్గతంగా ఉన్న మూడు డ్రైనేజీ కాలువలను సవ్యంగా నిర్వహణ చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి సూచించారు. కొండ గెడ్డ పూడిక తీత కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమానాశ్రయం, ఐఎన్ఎస్ డేగ, పోర్టు, జివిఎంసి, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఐఎన్ఎస్ డేగ కెప్టెన్ రాజ్ కుమార్ పొదర్, మాట్లాడుతూ ఆర్కే బీచ్ ప్రాంతంలో విమానాల రాక సమయంలో లేసర్ లైట్స్ కారణంగా ఇబ్బందులు కలుగుతున్నాయని, వీటిని అదుపు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అదేవిదంగా పక్షుల వలన విమానాలకు ప్రమాద శాతం అధికంగా పొంచి ఉందని , ఎయిర్ పోర్ట్ పరిసరాలు చుట్టూ వ్యర్థాలు చేరకుండా సంబంధిత శాఖల ద్వారా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో విమానాశ్రయ డైరెక్టర్ ఎస్ రాజారెడ్డి , కెప్టెన్ రాజ్ కుమార్ పొదర్, ఐఎన్ఎస్ డేగ , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పోర్ట్ ట్రస్ట్ సిబ్బంది , జివిఎంసి ,ఇరిగేషన్ మొదలగు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కుంభా రవిబాబు కి శుభాకాంక్షలు తెలిపిన అనంతగిరి వైఎస్ఆర్సిపి కుటుంబం



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులై శుక్రవారం శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ కుంభ రవిబాబు కి అనంతగిరి వైఎస్ఆర్పీనాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయవాడ ఒక కళా క్షేత్రంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయనను కలిసి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షురాలు శెట్టి నీలవేణి

వైస్ ఎంపీపీ దూరు జయవర్ధిని, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి ఎంపీటీసీ సభ్యులు జయశ్రీ అశోక్ తవిటి నాయుడు కో అప్షన్ సభ్యుడు షేక్ మదీనా సర్పంచులు రాములమ్మ పెంటమ్మ బిమ్మలమ్మ పాగి అప్పారావు చిరంజీవి సిరగం గణేష్ సన్యాసిరావు సన్యాసి వైయస్సార్సీపి మండల అధ్యక్షులు శెట్టి ఆనంద్ మాజీ జెడ్పిటిసి దురు గంగన్న దొర మాజీ వైస్ ఎంపీపీ దురియా రుక్మిణి రాంసాల లిరామ్మన్న దొర దూరియా సత్యనారాయణ రూడి సత్యనారాయణ గంగన్న వరలక్ష్మి భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు హాజరయ్యారు

## పవన్ కళ్యాణ్ కు వినతిపత్రం అందజేసిన సర్వసిద్ధి



పరవాడ:-విశాఖపట్నం లో జనవాణి కార్యక్రమంలో లంకెలపాలెం ఎన్నో ఏళ్ళు గా శిథిలావస్థకు చేరినటువంటి అంగన్వాడీ భవనాన్ని ఈ ప్రభుత్వం నిర్మించలేక పోయింది అని ఎందకు నిర్మాణం కాలేదు అని అడుగగా నిధులు లేవని సమాధనం చెప్పడం జరుగుటది ఈ అంగన్వాడీ సెంటర్ లొసుమారు గా30 మంది పిల్లలు ఉంటారు కోన్నీ ఏళ్ళ క్రితం అప్పటి కలెక్టర్ కు పిర్యాదు చేయగా తాత్కాలికము ఉన్న ఎలిమంటరి స్కూల్ కి ఉంచడం జరుగుతుంది ఈ అసమమర్ధ ప్రభుత్వం భవనం నిర్మించకపోయిన శిథిలావస్థకు ఉన్న భవనాలు ను తొలగించి ప్రమాధాలు నుంచి కాపాడాలని నిన్న జరిగిన జనవాణి కార్యక్రమంలో లంకెలపాలెం జనసేన నాయకులు సర్వసిద్ది సన్యాసిరాజు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.

## జర్నలిస్ట్‌పై దుండగుల కాల్పులు

పట్నా : బిహార్‌లో దారుణం జరిగింది. అరారియా జిల్లాలో శుక్రవారం ఉదయం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు జర్నలిస్టును కాల్చిచంపారు. మృతుడిని దైనిక్ జాగరణ్‌లో పనిచేసే బిమల్ యాదవ్‌గా గుర్తించారు. రాణీగంజ్‌లోని ఆయన నివాసానికి వచ్చిన నలుగురు దుండగులు నేరుగా యాదవ్ ఛాతీపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో యాదవ్ అక్కడికక్కడే మరణించారు. పోస్ట్‌మార్టం కోసం బాధితుడి మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించగా స్థానికుల ఆందోళనతో ఆ ప్రాంతం అట్టుడికింది. ఘటనా ప్రాంతానికి ఎస్పీ, స్థానిక ఎంపీ చేరుకున్నారు. అరారియా జిల్లాలోని రాణిగంజ్ మార్కెట్ ప్రాంతంలో దైనిక్ జాగరణ్‌లో పనిచేసే జర్నలిస్ట్ విమల్ యాదవ్‌పై ఆయన నివాసంలో దుండగులు కాల్పులు జరపడంతో యాదవ్ మరణించారని ఎస్పీ అశోక్ కుమార్ సింగ్ తెలిపారు.

## పంచాంగం

శనివారం
18-08-2023

a **మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం˘మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

## యూజియా ఫార్మా స్పెషాలిటీ సేవలో అభినందనీయం

### జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి రవి సుభాష్



పరవాడ:- యూజియా ఫార్మా స్పెషాలిటీ ( అరబిందో ఫార్మా లిమిటెడ్ అనుబంధ సంస్థ )సేవలు అభినందనీయమని అనకాపల్లి జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి రవి సుభాష్ పేర్కొన్నారు.. శుక్రవారం పరవాడ మండలం తానం బీసీ సంక్షేమ బాలుర వసతిగృహం మరియు పరవాడ సాంఘిక( ఎస్సీ ) సంక్షేమ బాలికల వసతి గృహంలో సి ఎస్ ఆర్ నిధులతో పునరుద్ధరణ పనులు జరిగాయి.. దీంట్లో భాగంగా రెండు హాస్టల్స్ పునరుద్ధారణ పనులకు ఒక్క హాస్టల్కు 25 లక్షల తరుపున మొత్తం 50 లక్షలు ఖర్చు చేశారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి రవి సుభాష్ విచ్చేసి హాస్టల్లో జరిగిన పనులు తీరును పరిశీలించి ఆనందము వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీయా ఫార్మ స్పెషాలిటీ సేవలను కొనియాడారు.. అలాగే అరబిందో ఎండి నిత్య రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎండి నిత్య రెడ్డి మాట్లాడుతూ మేము ఇటువంటి కార్యక్రమాలను ముమ్మందు ఎక్కువగా చేపడతామని కలెక్టర్కు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎండిఓ హేమ సుందర్ రావు, మండల విద్యాశాఖ అధికారి వన్ ఎం దివాకర్ రావు , ఏ ఎస్ డబ్ల్యూ ఓ సత్యవతి, డి ఎస్ డబ్ల్యు ఓ అజయ్ బాబు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ పి.సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ఇలా చేస్తే.. సంతోషం మీవెంటే..

సంతోషం, కోపం, బాధ, ఆందోళన వంటి అనేక భావనలు మనలో సహజంగా కలుగుతాయి. వీటన్నింటికీ మన మెదడులోని రసాయనాలే కారణం. ఈ విషయం శాస్త్రీయంగా నిరూపణ అయిన అంశం. మెదడులో విడుదలయ్యే నాడీ రసాయనాల వల్లే సంతోషం కలుగుతుంది కాబట్టి ఈ రసాయనాలను అదుపులో పెట్టుకుంటే ఎక్కువ ఆనందంగా ఉండొచ్చనేది శాస్త్రవేత్తల మాట. మన చుట్టూ ఉండే పరిస్థితులు, జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటివి ఒత్తిడికి గురిచేస్తాయి. ఫలితంగా ఆనందం దూరమవుతుంది. మరి ఇలాంటి సందర్భాల్లో మెదడులో హ్యాపీ కెమికల్స్ విడుదలయ్యేలా చూసుకుంటే మళ్లీ సంతోషాన్ని తిరిగి పొందవచ్చు. ఆనందాన్నిచ్చే రసాయనాలు విడుదలయ్యేందుకు ఏం చేయాలో.. దీనివల్ల సంతోషాన్ని ఎలా పొందాలో తెలుసుకుందాం..

**చల్లని నీటితో..** ఇది రోజూ క్రమం తప్పకుండా చేసేపనే. చల్లని నీరు తీసుకుని కాస్త ముఖంపై చల్లుకోండి. దీనివల్ల గుండె వేగం తగ్గి, వేగస్ అనే ఓ కీలకమైన నాడీ సంబంధిత నరం ఉత్తేజితమవుతుంది. ఫలితంగా గుండె పనితీరు మెరుగుపడుతుంది. కండరాలు ఎక్కువగా ఆక్సిజన్‌ను వినియోగించు కుంటాయి. వేగస్ ఉత్తేజితమైతే జీర్ణవ్యవస్థ కూడా బాగా పనిచేస్తుంది. మన మూడ్‌ని, ఆలోచనల్ని మార్చేందుకు పరోక్షంగా ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.

# మద్యంతో మరింత చలి!

చలి నుంచి కాపాడుకోవటానికి కొందరు మద్యం తాగటం చూస్తుంటాం. దీంతో లాభం కన్నా నష్టమే ఎక్కువ. మద్యం తాగిన తర్వాత ఒళ్లు కాస్త వెచ్చబడినట్టు అనిపించటం నిజమే. అయితే ఇదేమీ ఎక్కువసేపు ఉండేది కాదు. తాత్కాలిక ప్రభావమే. మద్యం రక్తనాళాలు విప్పారేలా చేస్తుంది. ముఖ్యంగా చర్మం కింది సూక్ష్మ రక్తనాళాలు విప్పారతాయి. దీంతో చర్మానికి రక్త సరఫరా పెరిగి, వేడి భావన కలుగుతుంది. ఇది చలి నుంచి కాపాడుకోవటానికి శరీరం చేసే ప్రయత్నానికి విరుద్ధం. సాధారణంగా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఒంట్లోంచి వేడి బయటకు



వెళ్లకుండా మన శరీరం రక్తనాళాలు సంకోచించేలా చేసుకుంటుంది. మద్యం తాగితే ఈ రక్షణ ప్రక్రియ దెబ్బతింటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. బయటి చలి ప్రభావానికి ఇది త్వరగా చల్లారుతుంది కూడా. మరోవైపు రక్త ప్రసరణ మూలంగా పుట్టిన వేడిని చల్లార్చుకోవటానికి చెమట్లు పడుతుంటాయి. ఫలితంగా ఒంట్లోని అవయవాల ఉష్ణోగ్రత (కోర్ టెంపరేచర్) తగ్గుతుంది. కొన్నిసార్లు మనకు తెలియకుండానే చాలా వేగంగా శరీర ఉష్ణోగ్రత పడిపోతుంది. శరీర ఉష్ణోగ్రత అతిగా పడిపోతే తలతిప్పు, సరిగా మాట్లాడలేకపోవటం, ఏకాగ్రత కొరవడటం వంటి దుష్ప్రభావాలెన్నో ముంచుకొస్తాయి. ఇక అతిగా మద్యం తాగటం వల్ల అధిక బరువు, గుండెజబ్బులు, కాలేయ జబ్బులు, క్యాన్సర్ల వంటి సమస్యల ముప్పులూ పెరుగుతాయి. కాబట్టి చలి నుంచి కాపాడుకోవటానికి మద్యం తాగటం కన్నా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండటం, ఉన్ని దుస్తులు ధరించటం, తలకు చెవులకు మఫ్లర్ కట్టుకోవటం, విటమిన్ సితో కూడిన పుల్లటి పండ్లు తినటం, చర్మానికి తరచూ మాయిశ్చరైజర్లు రాసుకోవటం మంచిది.

# గుండె ఆరోగ్యానికి చిన్న మార్పులైనా చాలు!



గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవటం, గుండెజబ్బుల బారినపడకుండా చూసుకోవటం ఎంత ముఖ్యమో కొవిడ్-19 మహమ్మారి మరోసారి గుర్తుచేసింది. గుండెజబ్బులతో బాధపడేవారికి కరోనాజబ్బు తీవ్ర చిక్కులు తెచ్చిపెట్టటం చూస్తున్నదే. కరోనాతో మరణించినవారిలో గుండెజబ్బులు గలవారి సంఖ్యా ఎక్కువగా ఉండటం తెలిసిందే. మనకు కొవిడ్-19 కారక సార్స్-కోవీ-2 కొత్తదే కావొచ్చు. ఇది విసిరిన సవాళ్లు కొత్తవి కావొచ్చు. కానీ గుండెజబ్బుల మీద దశాబ్దాలుగా అధ్యయనాలు సాగుతూనే ఉన్నాయి. జీవనశైలి పరమైన అలవాట్లు గుండె మీద ఎంతగానో ప్రభావం చూపుతాయన్నది ఇవన్నీ స్పష్టంగానే పేర్కొంటున్నాయి. పొగ మానెయ్యటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, చురుకుగా ఉండటం, బరువు తగ్గటం, రక్తపోటు అదుపులో ఉంచుకోవటం, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవటం, రక్తంలో గ్లూకోజును తగ్గించుకోవటం.. ఈ ఏడు సూత్రాలు గుండెకు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చాలాకాలంగా చెబుతూనే ఉన్నారు. ఇవి ఒక్క గుండె ఆరోగ్యానికే కాదు, కొవిడ్-19, ఫ్లూ వంటి ఇన్‌ఫెక్షన్ల ముప్పులు తగ్గటానికీ దోహదం చేస్తాయి.

మరీ ఏడు సూత్రాలంటే ఎలా? అన్నీ పాటించటం ఎక్కడ కుదురుతుంది? అనుకునేవారు కొన్ని ఆచరించినా చాలు. ఆ మాటకొస్తే అందరికీ బరువు తగ్గాల్సిన, గ్లూకోజు అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉండకపోవచ్చు. చాలామందికి పొగ తాగే అలవాటూ లేకపోవచ్చు. నిజానికి ఇక్కడ సూత్రాల సంఖ్య ప్రధానం కాదు. ఎంతవరకు ఆచరిస్తున్నామన్నదే ముఖ్యం. మనలో చాలామంది కూరగాయలు, పొట్టుతీయని ధాన్యాలు, చిక్కుళ్లు, పండ్ల వంటివి అంతగా తిననే తినరు. వ్యాయామాలూ సరిగా చేయరు. వారానికి కనీసం 150 నిమిషాల సేపు వేగంగా నడవటం వంటి ఒక మాదిరి తీవ్రమైన వ్యాయామం చేయాలన్నది నిపుణుల సిఫారసు. అలాగే వారానికి కనీసం 2 సార్లు బరువులు ఎత్తటం వంటి కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలూ చేయాలి. ఈ ఆహార, వ్యాయామ నియమాలు రెండింటిని పాటిస్తేనే బరువూ అదుపులో ఉంటుందనుకోండి. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్, గ్లూకోజు సైతం నియంత్రణలో ఉంటాయి. అందువల్ల కొన్ని చిన్న మార్పులతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం మీద దృష్టి పెట్టినా పెద్ద ఫలితమే కనిపిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

ఆహారంలో మార్పు: కొవ్వు పదార్థాలు తగ్గించుకోవటం ముఖ్యం. మాంసాహారులైతే అప్పుడప్పుడు మాంసానికి బదులు చిక్కుళ్లు తినొచ్చు. వీటితో కొవ్వులేకుండానే మంచి ప్రొటీన్ లభిస్తుంది. వేపుళ్లు కాస్త తగ్గించినా మేలే. వనస్పతికి దూరంగా ఉంటే ఇంకా మంచిది. అలాగే బాగా పాలిష్ పట్టిన బియ్యం కన్నా ఒక పట్టు బియ్యం, దంపుడు బియ్యం రుచి చూడొచ్చు. ఇంతకుముందు ఎరగని కొత్త కూరగాయలనూ ఒకసారి లాగించొచ్చు. ఇవేవీ కష్టమైన పనులేమీ కాదు.

గుండె వేగాన్ని పెంచే వ్యాయామాలు: వీటిని 10 నిమిషాలు చేసినా సరే. ఇందుకోసం ఇంటి చుట్టుపక్కల్లోనే కాస్త వేగంగా నడవొచ్చు. వీలుంటే ట్రెడ్‌మిల్ మీద నడవచ్చు. ఎలాంటి వ్యాయామ పరికరాలు లేవని బాధపడాల్సిన పనిలేదు. ఉన్నచోటే ఎగరటం, గుంజీలు తీసినట్టు పిరుదులను మోకాళ్ల ఎత్తు వరకు వచ్చేలా నడుమును కిందికి తేవటం, కాళ్లు లేపటం, చేతులు తిప్పటం వంటివి చేసినా చాలు.

ఆరోగ్య సంఖ్యలపై అవగాహన: గుండె ఆరోగ్యం తీరుతెన్నులను శరీరమే పట్టిస్తుంది. వీటిని గుర్తించే నేర్పే కావాలి. ఇందుకోసం కొన్ని సంఖ్యల గురించి తెలుసుకొని ఉండటం మంచిది. ఒకసారి శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) ఎంతుందో చూసుకోండి. ఇది 18.5 నుంచి 25 మధ్యలో ఉండాలి. పెరిగితే జాగ్రత్త పడాల్సిందే. రక్తపోటు 120/80 కన్నా తక్కువ ఉండాలి. రక్తంలో మొత్తం కొలెస్ట్రాల్ సంఖ్య 200 ఎంజీ/డీఎల్ కన్నా మించకూడదు. ఇక పరగడుపున రక్తంలో గ్లూకోజు 100 ఎంజీ/డీఎల్ కన్నా తక్కువగా ఉండాలి. అయితే ఇవి అందరిలో ఒకేలా ఉండాలనేమీ లేదు. వయసు, ఇతరత్రా జబ్బులు, వంశపారంపర్యంగా వచ్చే స్వభావాల వంటివన్నీ వీటిపై ప్రభావం చూపొచ్చు. ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి ఆయా సంఖ్యలు ఎంత మోతాదులో ఉండాలో తెలుసుకొని, నడచుకోవాలి.

# పచ్చబొట్లతో జాగ్రత్త!



పచ్చబొట్టు మనకు కొత్త కాదు. ఒకప్పుడు ముచ్చట కొద్దీ పొడిపించుకునేవారు. ఇప్పుడిదో సౌందర్య సాధనంగానూ మారిపోయింది. ఒకనాటి ఆలివ్ గ్రీన్‌లోనే కాదు, రకరకాల రంగుల్లోనూ పచ్చబొట్లు దర్శనమిస్తున్నాయి. వీటితో అందం ఇనుమడించటం మాట అటుంచితే కొన్ని ముప్పులు లేకపోలేదు. జాగ్రత్తలు తీసుకోకపోతే జబ్బుల బారినపడే ప్రమాదముంది.

కళాకారులు చేత్తో పట్టుకునే పరికరంతో చర్మం లోపలి పొరల్లోకి రంగు ద్రవ్యాలను జొప్పిస్తారు. మత్తుమందు ఇవ్వకపోవటం వల్ల కొంత నొప్పి పుడుతుంది. కొన్నిసార్లు రక్తస్రావం కావొచ్చు. సూదులను సరిగా శుభ్రం చేయకపోతే ఇన్‌ఫెక్షన్లు తలెత్తొచ్చు. హెపటైటిస్ బి, సి వంటి తీవ్ర ఇన్‌ఫెక్షన్లూ సోకొచ్చు.

కొన్ని వర్ణద్రవ్యాల్లో లోహాలుంటాయి. ముమ్ముందు ఎప్పుడైనా ఎంఆర్‌ఐ తీస్తే వీటి మూలంగా మంటతో కూడిన నొప్పి రావొచ్చు. వాపు తలెత్తొచ్చు. ఎంఆర్‌ఐ ఫలితాలూ తప్పుగా రావొచ్చు.

రంగులతో.. ముఖ్యంగా ఎరుపు, ఆకుపచ్చ, పసుపు, నీలి రంగులతో కొందరికి అలర్జీ మొదలవ్వచ్చు. ఇది దురదకు దారితీస్తుంది. కొన్నిసార్లు ఏళ్ల తర్వాత కూడా దురద రావొచ్చు.

చెమట గ్రంథులు ఉండే పొరల్లో రంగులను జొప్పించటం వల్ల చెమట గ్రంథుల పనితీరు అస్తవ్యస్తం కావొచ్చు. చెమట ఉత్పత్తి 50% వరకు తగ్గిపోవచ్చు. పెద్ద పెద్ద పచ్చబొట్లు పొడిపించుకున్నవారిలో ఇలాంటిది ఎక్కువ. వేడి, తేమతో కూడిన చోట్ల పనిచేసేవారికి, క్రీడాకారులకు ఇది చిక్కులు తెచ్చిపెట్టొచ్చు.


ఇన్‌ఫెక్షన్ మూలంగా చర్మకణాలు దెబ్బతిని, కణజాలం గట్టి పడొచ్చు. కొందరికి చిన్న చిన్న గడ్డల్లాంటివి ఏర్పడొచ్చు. దీంతో చర్మం సాగే గుణం తగ్గిపోతుంది. కదలికలు కష్టమవుతాయి. ఇలాంటి సమస్యలకు దీర్ఘకాలం చికిత్స అవసరమవుతుంది.

**ఇవి చూసుకోవాలి..**

- పచ్చబొట్టు వేసేవారు విధిగా చేతులకు గ్లవుజులు ధరించేలా, స్టెరిలైజ్ చేసిన పరికరాలనే వాడేలా చూసుకోవాలి.
- టేబుళ్లు, చర్మాన్ని స్టెరిలైజింగ్ ద్రావణాలతో శుభ్రం చేసిన తర్వాతే పచ్చబొట్టు పొడిపించుకోవాలి.
- పచ్చబొట్టు వేయించుకున్నాక చర్మాన్ని పొడిగా ఉంచుకోవాలి. దుమ్మూధూళి, ఎండ పడనీయొద్దు. చర్మానికి అంటుకుపోయే దుస్తులు వేసుకోవద్దు. బొట్టు వేసిన భాగం నయం కావటానికి రెండు వారాలు పట్టొచ్చు.

# భుజబలం కాపాడుకుందాం..!

## నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు..!



మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్థబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

మనిషి తన పనులు తాను చేసుకోవాలన్నా.. ఉపాధి మార్గాలు వెతుక్కోవాలన్నా కాళ్లూ చేతులూ పనిచేయాలి. ఆ రెండు వ్యవస్థలూ సక్రమంగా ఉంటేనే మనుగడ. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల చిన్న వయసులోనే కీళ్లనొప్పుల బారిన పడుతున్నారు చాలామంది. ప్రత్యేకించి మోకాళ్ల నొప్పి, భుజం నొప్పితో బాధపడేవారి సంఖ్య మరింత పెరుగుతున్నది. మోకాళ్ల నొప్పి వయోధికులలో ఎక్కువగా కనిపిస్తుండగా, భుజానికి సంబంధించిన సమస్యలు మాత్రం అన్ని వయసుల వారినీ ఇబ్బంది పెడుతున్నాయి. అదనంగా.. పోషక విలువల లోపాలు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు కూడా భుజాలను శక్తిహీనం చేస్తున్నాయి.

ప్రధాన సమస్యలు ఇవే..

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బందిపెడతాయి. అవి..

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40-60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా, దీర్ఘకాలం బాధపెడుతుంది.

**లక్షణాలు**

భుజం బిగుసుకుపోవడం. కదలికలు తగ్గిపోవడం. నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి. బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది. చేతులు కదిలించలేని పరిస్థితి.

స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.

నిర్ధారణ పద్ధతి

ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్‌ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

**చికిత్సా విధానం**

ప్రారంభ దశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు. ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హైడ్రోడైలటేషన్ పద్ధతిలో ఇంజెక్షన్ సాయంతో ఉపశమనం కలిగించవచ్చు. ఏ పద్ధతులూ పనిచేయనప్పుడు షోల్డర్ ఆర్థోస్కోపీ విధానమే పరిష్కారం.

**షోల్డర్ డిస్‌లొకేషన్**

షోల్డర్ డిస్‌లొకేషన్.. దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15-40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలు జారే ఆస్కారం ఉంది. దీనివల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుంది.


**నిర్ధారణ పద్ధతి**

ఎంఆర్‌ఐ ద్వారా గుర్తించవచ్చు. లక్షణాలుజి భుజంలో తీవ్రమైన నొప్పి. చెయ్యి పైకెత్తలేక పోవడం. చేతిని కదపలేకపోవడం.బరువులు లేపలేకపోవడం. వ్యాయామం చేయలేకపోవడం.ఆటలు ఆడలేకపోవడం.

**చికిత్సా విధానం**

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. ఈ సమస్యకు షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతి ద్వారా చికిత్స చేస్తారు. ఇక్కడ, సాధారణ సర్జరీలా పొడవైన కోత పెట్టకుండా చిన్నపాటి రంధ్రం చేసి కీలును సరిచేస్తారు. ఇది డే కేర్ సర్జరీ. దవాఖానాకు ఉదయం వెళ్లి సాయంత్రానికి డిశ్చార్జ్ అయిపోవచ్చు. ఈ చికిత్సలో కోత ఉండదు కాబట్టి, నొప్పి కూడా తక్కువే. రోగి త్వరగా కోలుకుంటారు. మూడు నాలుగు రోజుల్లోనే సొంతంగా పనులు చేసుకోవచ్చు. క్రీడాకారులు నెలల వ్యవధిలోనే మైదానంలో అడుగుపెట్టవచ్చు. నిక్షేపంగా వ్యాయామాలూ చేసుకోవచ్చు.

షోల్డర్ ఆర్థరైటిస్ లేదా భుజం కీళ్ల అరుగుదల కూడా తీవ్ర సమస్యే. మోకీళ్లు అరిగినట్టే, భుజం కీళ్లు కూడా అరుగు తాయనే విషయం చాలామందికి తెలియదు. అరవై నిండినవారిలో ఈ ఇబ్బంది



అధికంగా కనిపిస్తుంది. షోల్డర్ ఆర్థరైటిస్‌కు వృద్ధాప్యమే తొలి శత్రువు.

లక్షణాలు

క్రమంగా భుజం నొప్పి పెరగడం. కదలికలు తగ్గిపోవడం. భుజం కదులుతున్నప్పుడు ఒక రకమైన శబ్దం.రోజువారీ పనులకు ఇబ్బంది.నిద్రలో భరించలేని నొప్పి.

నిర్ధారణ పద్ధతి

షోల్డర్ అర్థరైటిస్‌ను సాధారణ ఎక్స్‌రేతో నిర్ధారించవచ్చు. ఆ నివేదిక ఆధారంగా భుజంలోని కీళ్ల అరుగుదలను తెలుసుకోవచ్చు.

చికిత్సా విధానం

ప్రారంభదశలో కొన్నిరకాల వ్యాయామాల (ఫిజియోథెరపీ)తో పాటు మందుల ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. సమస్య తీవ్రమైపోయి.. భుజం కీళ్లు ఎక్కువ అరుగుదలకు గురైనప్పుడు షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తప్పదు. ఆ శస్త్ర చికిత్సతో రోగి సాధారణ స్థితికి వచ్చేస్తారు.


రొటేటర్ కఫ్ టేర్స్ (భుజం కండరాల చీలిక)

షోల్డర్ రొటేటర్ కఫ్ టేర్స్ లేదా భుజం కండరాల చీలికలు అనేవి ప్రమాదాల్లో దెబ్బతగిలినప్పుడు ఏర్పడతాయి. వయసురీత్యా వచ్చే కండరాల బలహీనత వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేయి పైకెత్తినప్పుడు నొప్పిగా అనిపిస్తుంది. బరువులు మోయాలంటే విల

విల్లాడి పోతారు. నిర్ధారణ పద్ధతి

ఈ సమస్యను ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. ఎంఆర్‌ఐ స్కాన్ ద్వారానే కచ్చితంగా నిర్ధారించవచ్చు.

**చికిత్సా విధానం**




భుజం కండరాల్లో చీలిక చిన్నగా ఉన్నప్పుడు.. కొన్ని వ్యాయామాలు, ఇంజెక్షన్ల ద్వారా నయం చేయవచ్చు. సమస్య తీవ్రత పెరిగినప్పుడు.. షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతిలో కండరాల చీలికను కలపడానికి కుట్టు వేయవచ్చు. లోకల్ అనస్థీషియా ద్వారా లోపాన్ని సరిచేయవచ్చు. ఈ చికిత్సా పద్ధతిలో రోగిని అదే రోజు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారు. కాబట్టి, భుజాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా.. ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చు. ఎంత త్వరగా వైద్యులను సంప్రదిస్తే అంత మంచిది. సరైన పోషకాహారం, రోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నన్ని బరువులు మోసే భుజాన్ని రక్షించుకోవడం మన బాధ్యత.

రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరీ ముఖ్యంగా మధుమేహ రోగులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది.

క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు ప్రారంభంలో భుజాలకు సంబంధించిన వామప్ ఎక్సర్‌సైజులు చేయాలి. వారాలతరబడి భుజం నొప్పి వెంటాడు తున్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆర్థోపెడిక్ సర్జన్‌ను సంప్రదించడం ఉత్తమం. ప్రత్యేకించి క్రీడాకారులు.. మైదానంలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల్లో భుజం నొప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. చికిత్స కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భయం వద్దు.

శస్త్ర చికిత్స భయంతో నాటు మందులు, అశాస్త్రీయ విధానాలు అనుసరిస్తే.. మొదటికే మోసం వస్తుంది.





# ఆర్టీవోగా ఎంపికైన ఏయూ పరిశోధక విద్యార్థి




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రవిశ్వవిద్యాలయం జాగ్రఫీ విభాగం పరిశోధక విద్యార్థి గోపిశెట్టి మనోహర్ గ్రూప్ 1 పరీక్షల్లో ఆర్టీవోగా ఎంపికయ్యారు. శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో మనోహర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య పి.సునీత, ఆచార్య టి.వెంకటకృష్ణ, ఆచార్య అనూజ టిగ్గాలు పాల్గొన్నారు. 2018లో జెఆర్ఎఫ్ సాధించి, ఏయూలో పిహెచ్‌డిలో చేరారు. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణీకరణ అనే అంశంపై మనోహర్ పిహెచ్‌డి చేస్తున్నారు. తొలి ప్రయత్నంలోనే గ్రూప్ 1 అధికారిగా మనోహర్ ఎంపిక కావడం పట్ల వీసీ ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మనోహర్‌ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అభినందించారు.

## ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగంపై ప్రజలలో అవగాహన కల్పించాలి

### ఫోర్టిఫైడ్ బియ్యంలో అధిక పోషకాలు - జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : ఫోర్టిఫైడ్ బియ్యం పై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసి, వినియోగంపై అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మద్రిపాలెం లో గల ఎఫ్ సి ఐ గోడౌన్స్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫోర్టిఫైడ్ బియ్యంతో తయారుచేయు వంటకాల పోటీల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ బియ్యం పౌష్టిక విలువలతో కూడుకున్నదని, మనం రోజు తినే ఆహార పదార్థాలలో పోషక లోపాలను సమతుల్యం చేసేందుకు కృత్రిమంగా కొన్ని పోషకాలు కలిపి ప్రతి 100 కేజీల బియ్యం కు ఒక కేజీ కృత్రిమ బియ్యం గా తయారు చేయుటను ఫోర్టిఫికేషన్ అంటారని తెలిపారు. మానవ శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కొరకు మరియు అవసరమైన ఐరన్, పెంపొందేందుకు ఫోర్టిఫైడ్ బియ్యం దోహదపడుతుందని అన్నారు. గర్భిణీలకు, చిన్నపిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడు తుందని చెప్పారు .

ఈ సందర్భంగా ఫోర్టిఫైడ్ బియ్యంతో తయారుచేసిన వంటకాలలో టిఆర్ఎం కాలనీ కి చెందిన అంగన్వాడి సూపర్వైజర్ కే కృష్ణవేణి కి మొదటి బహుమతి, రెండో బహుమతిగా మౌలా బిబి, నూకరత్నం, ఆదిలక్ష్మిల కు అందజేయడం జరిగింది. అదేవిధంగా డ్వాక్రా గ్రూపుకు చెందిన బి వరలక్ష్మికి మూడో బహుమతి అందజేశారు.

ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు , డి ఎల్ డి ఓ పూర్ణిమదేవి, డి ఎం సివిల్ సప్లై ఐ.రాజేశ్వరి, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, ఎ డి డిజేబుల్ వెల్ఫేర్ మాధవి, డి ఆర్ డి ఎ పి డి శోభారాణి, డీఎస్ఓ సూర్యప్రకాశరావు, 24వ వార్డ్ కార్పొరేటర్ పద్మారెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు, డ్వాక్రా సంఘం సభ్యులు, చౌక ధరల దుకాణాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరిలోవలో రోడ్ల విస్తరణ పై నగర మేయర్, కమిషనర్ ఆరా!



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : 11వ వార్డులో రోడ్ల విస్తరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు.

శుక్రవారం వారిరువురూ 2వ జోన్, 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ పార్వతి నగర్, బాలాజీ నగర్ తోటగరువు జంక్షన్, రవీంద్ర నగర్, ఓల్డ్ డైరీ ఫారం, తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు, అంబేద్కర్ విగ్రహం నుండి పెదగదిలి జంక్షన్ వరకు, తోటగరువు నుండి రవీంద్ర నగర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేయుటకు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఆరిలోవ ప్రధాన రహదారి, గ్రీన్ బెల్ట్ ఏరియాలో ఆక్రమణలు తొలగించాలని ఆరిలోవ ప్రధాన రహదారి లో గెడ్డలపై కల్వర్టులు, వంతెనలు విస్తరణ పనులు చేపట్టాలని, వివేకానంద పార్కు ఆధునికరణ కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరిలోవ ప్రాంతంలో రోడ్డుకిరువైపులా ఉన్న ఆక్రమణలు, భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారిని సునీత ను ఆదేశించారు. పెదగదిలి లో ఫుట్ పాత్ పనులు, భూగర్భ డ్రైనేజీ పనులను సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు ను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాని ఇంజనీర్ రవికృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఏఎమ్ఓహెచ్‌డాక్టర్ ఎన్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీరు మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు..

## ఇంటి ఇంటి ఓటరు సర్వే శతశాతం పూర్తి చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

విశాఖపట్నం : ఇంటింటి ఓటరు సర్వే శతశాతం పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటింటి సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని, అదే సమయంలో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఇప్పటి వరకు 7,01,879 ఇళ్లకు గాను, 82.46 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 13,22,973 ఓటర్ల సర్వే చేయడం జరిగిందన్నారు.

రానున్న మూడు రోజుల్లో శతశాతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, వి ఎమ్ ఆర్ డి ఎ ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అప్పన్న ధ్వజ స్థంభం బంగారు తాపడంకి సీ ఎం ఆర్ విరాళం



సింహాచలం: దక్షిణ భారతదేశంలో ప్రముఖ శ్రీవైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయం ధ్వజస్తంభం స్వర్ణతాపడం పనులు కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సుమారు కోటీ ఎనభై లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రస్తుతం ఉన్న రాగి రేకుపై బంగారు తాపడాన్ని చేయించనున్నారు. ఇందుకోసం కిలో ఆరువందల గ్రాముల బంగారం అవసరం కానుంది. నగరంలోని ప్రముఖ బంగారం, వస్త్రాలు వ్యాపార సంస్థ అధినేత మావూరి వెంకటరమణ ధ్వజ స్తంభం స్వర్ణతాపడానికి అయ్యే ఖర్చును విరాళంగా సమర్పిస్తున్నారు. చెన్నై కి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ ధ్వజస్తంభం స్వర్ణ తాపడం పనులు చేపట్టనుంది. ఈనేపథ్యంలో ధ్వజస్తంభం స్వర్ణతాపడం పనులు శుక్రవారం సాంప్రదాయంగా ప్రారంభమయ్యాయి. ఆగమశాస్త్రాన్ని అనుసరించి అర్చకులు ధ్వజస్తంభం వద్ద పూజాదికాలు నిర్వహించారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కలశావాహనం చేశారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, దేవాలయం ఏ ఈవో భ్రమరాంబ, ఈఈ రాంబాబు, ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు, ఆస్థానాచార్యులు రాజగోపాల్, పర్యవేక్షకులు సునీలు పి ఆర్ ఓ నాయుడు సీఎం ఆర్ సంస్థల ఆర్థిక విభాగం అధిపతి మాడా చంద్రశేఖర్ ఆజాద్, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్ రాజ్, దొడ్డి రమణ, సంపంగి శ్రీను, శ్రీదేవి వర్మ కృష్ణమూర్తి పాత్రుడుతో పాటు పలువురు సభ్యులు టెంకాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. 48 అడుగుల ఎత్తయిన ధ్వజ స్తంభం పై ప్రస్తుతం ఉన్న రాగి రేకులను కూలీలు తొలగిస్తున్నారు. నెలరోజుల్లో పనులు పూర్తి చేసి తీసుకువస్తామని కాంట్రాక్టర్ రామచంద్ర రెడ్డి తెలియజేసారు.

ప్రస్తుతం ఉన్న ధ్వజస్తంభం పనుల నేపథ్యంలో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సరిచేసి సంప్రదాయ బద్ధంగా తయారు చేయాలని వైదిక పెద్దలు సూచించారు. దేవాలయ సంప్రదాయంలో ధ్వజస్తంభం అత్యంత ప్రధానమైనద వైదికులు వెల్లడించారు.



# మాదక ద్రవ్యాలు దూరంగా ఉండాలి




విజయనగరం, **(విజయభాను న్యూస్)** : జిల్లా ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ ఆగస్టు 18న మమేకమై, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించి, విద్యార్థుల బంగారు భవిష్యత్తును నాశనం చేసే మత్తు, మాదక ద్రవ్యాలు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తులు వాటి నుండి బయట పడలేక, విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడుతూ, భవిష్యత్తు నాశనం చేసుకొంటూ, తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, సైకియాట్రిక్ HOD డా. మల్లిక, సైకియాట్రిక్ డా. ఎస్.వి.రమణ, డ్రగ్ డీ అడిక్షన్ వైద్యులు డా. హరీష్, ఎస్బి సిఐ శ్రీ విజయనాథ్, భోగాపురం సిఐ బి.వి.వెంకటేశ్వర రావు, డెంకాడ ఎస్ఐ యు.మహేష్, కళాశాల ప్రొఫెసర్స్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## జివిఎంసి ఉద్యోగుల గ్రీవెన్స్ కి 10 ఫిర్యాదులు

విశాఖపట్నం, : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఉద్యోగుల గ్రీవెన్స్ కు 10 ఫిర్యాదులు అందాయని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జివిఎంసి ఉద్యోగుల గ్రీవెన్స్ అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసి రావుతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల శ్రేయస్సు కోరి వారి సర్వీస్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి నెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా జివిఎంసిలో నిర్వహించిన గ్రీవెన్స్ కు 10 ఫిర్యాదులు అందాయని వాటిని పరిశీలించి కమిషనర్ నిర్ణయం మేరకు పరిష్కరించేందుకు తగు నిర్ణయం తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, డిడి(హార్టికల్చర్) దామోదర రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ కోహ్లీ కెరీర్‌కు15 ఏళ్లు..

న్యూఢిల్లీ: భారత జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ కి రికార్డులు కొత్త కాదు. ఫార్మాట్ ఏదైనా పరుగుల వరద పారించడం అతడికి వెన్నతో పెట్టిన విద్య. అందుకనే అనతి కాలంలోనే ప్రపంచంలోని మేటి ఆటగాళ్లలో ఒకడిగా పేరొందాడు. అభిమానులందరూ అతడిని ముద్దుగా కింగ్ అని పిలుస్తుంటారు. ఇక ఈ రికార్డుల రారాజు ఈరోజుతో అంతర్జాతీయ కెరీర్‌లో అడుగుపెట్టి సరిగ్గా 15 ఏండ్లు పూర్తయ్యాయి. 2008 ఆగస్టు 18న శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌తో విరాట్ కోహ్లీ టీమిండియా తరఫున అంతర్జాతీయ కెరీర్‌ను మొదలుపెట్టాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అతడు వెనుతిరిగి చూసుకోలేదు. టెస్టులు, వన్డేలు, టీ20లు ఇలా మూడు ఫార్మాట్లలో కలిపి ఇప్పటివరకు 500 మ్యాచ్‌లకు పైగా ఆడాడు. నిలకడగా రాణిస్తూ ఛేజ్ మాస్టర్‌గా, సచిన్ వారసుడిగా మాజీలచే కితాబు అందుకున్నాడు. ఈ క్రమలోనే మహేంద్ర సింగ్ ధోనీ నుంచి 2014లో కోహ్లీ టెస్టు పగ్గాలు అందుకున్నాడు. అతన దూకుడు స్వభావంతో టీమిండియాను నంబర్ 1 జట్టుగా నిలిపాడు. అంతేకాదు ఐసీసీ తొలిసారి నిర్వహించిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేర్చాడు. అయితే.. ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో భారత జట్టు అనూహ్యంగా ఓడిపోయింది. రెండోసారి డబ్ల్యూటీసీ చేరినా ఫలితం మారలేదు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com